
# రాధామాధవీయం



వాలి హిరణ్మయీదేవి

సోఫాలో కూర్చొని స్వెటర్ అల్లుతోంది రాధ.

చకచకా కదులుతున్న ఆమె వేళ్ళవంకే చూస్తున్నాడు రాఘవరావ్.

తన కళ్ళముందరి రాధ - తల్లికాబోతుందంటే అతడికెంతో ఆనందంగా - ఆశ్చర్యంగా ఉంది.

మాతృత్వం తెచ్చే అందం రాధలో మరింతగా కనబడుతోంది. నిన్న మొన్న ఫ్రాకులేసుకొని స్కూల్ కెళ్ళిన పిల్లేనా? లంగా - ఓణీలతో జింకపిల్లలా ఎగిరిన రాధేనా - ఈ రాధ అనుకుంటున్నారు. పండిన పళ్ళతో భారంగా వంగిన చెట్టు గుర్తుకొస్తుంది. వింత అందాన్నిస్తోంది. ఆ మొహంలో కన్పిస్తోన్న అందమయిన అలసట 'ఛ - పిల్లకు నాదిష్టే తగిలేను' అనుకొంటూ లేచాడు రాఘవరావ్.

ఇంతలో పోస్ట్‌మాన్ లెటర్ ఇచ్చి వెళ్ళాడు "ఇంకేంటి అల్లుడు రాసిందే అయ్యుంటుంది" అనుకొంటూ కవర్ తిప్పి చూశాడు ఫ్రమ్ మాధవ్ - అని ఉంది.

"రాధమ్మా నీకు లెటర్" అన్నాడు.

స్వెటర్‌ని చటుక్కున వదిలి - 'ఏదీ' అంటూ గభాలున లేవబోయింది.

"జాగ్రత్తే తల్లీ - ఏమిటా ఆత్రం - మీ నాన్న నీకివ్వడా ఏం?" అంది మంచంలో పడుకొన్న ఆమె అమ్మమ్మ.

రాఘవరావందించిన కవర్ తీసుకొని, తన బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది రాధ. ఆత్రంగా కవర్ చింపింది.

ముత్యాలు పేర్చినట్లున్న దస్తూరిమీదికి ఆమె కళ్ళు పరుగులు పెట్టసాగాయ్.

"రాధా! ఎలా ఉన్నావ్? నాకు మాత్రం క్షణ క్షణం గడవటం కష్టంగా ఉంది.

సృష్టంతా విశ్రాంతి తీసుకొంటున్నట్లు మౌనంగా ఉంది - మన బెడ్ రూమ్ పక్కన నువ్వు నాటిన మాలతీ లత మీదుగా వచ్చే గాలులు నీకు బదులుగా సేద తీర్చాలని చూస్తున్నాయ్ గానీ నీ శరీర సుగంధానికి అలవాటుపడిన నాకు ఏమాత్రం సాంత్వనని ఈయలేకపోతున్నాయి.

అదుగో చంద్రుడు మబ్బు చాటునుండి వచ్చేశాడు - తన వెన్నెలల్ని నా మీదకు ప్రసరింపచేయబోతున్నాడు గానీ నీ నవ్వుల వెన్నెలలో తడిసిన నామీద - అవేమాత్రం సోకటం లేదు.

ఉండుండి కొబ్బరాకులు వింజామరలు వీస్తున్నాయి. కానీ ఏం లాభం? ఈ వెండి వెన్నెల, గోరువెచ్చని చలితోపాటు - మనసైన చెలి నీవే లేకపోయాక?

ఏంటో - కృష్ణశాస్త్రి కవితలు, ఘంటశాల పాటలు, కొబ్బరాకుల కదలికల్లో దోబూచులాడే జాబిల్లి విన్యాసాలు - ఇవే పరమానందం

అనుకొంటూ బ్రతికే నా జీవితంలోకి నువ్వు ప్రవేశించి నీ చిలిపితనంతో, ప్రేమానురాగాలతో, అల్లరి ఆప్యాయతలతో నన్ను నిలువెల్లా వెల్లువై కమ్మేశావ్. అన్ని అందాలకు కారణం కేవలం నీ ఉనికి మాత్రమే అనుకొనేలా చేశావ్ - ఇప్పుడేమో నిర్దాక్షిణ్యంగా నన్ను వదిలేసి పుట్టింట్లో హాయిగా నీ చెల్లెళ్ళతో తమ్ముడితో రోజుల్ని క్షణాల్లా గడిపేస్తున్నావ్.

అదేంటో నీ సమక్షంలో రెక్కలొచ్చి మింటికెగిసిన పావురాయిల్లా, రోజులు చప్పున గడిచిపోయేవి. ఇప్పుడేంటి ఇలా ఏనుగును మింగిన కొండచిలువలా - భారంగా కదుల్తున్నాయి.

తెల్లవారుతోంది బద్ధకంగా, పొద్దుగుంకుతోంది అతి భారంగా. నువ్ పక్కన లేకుంటే ఆకలి లేదు - దప్పిక లేదు. కదిలే జీవచ్ఛవంలా ఉన్నాను.

మన అనురాగఫలాన్నేదో ఇక్కడే ఉండి అందించవచ్చుగా. మొదటి కాన్పు - మా ఇంట్లో జరగాలీ అంటూ అత్తగారేమో నిన్ను డేగలా ఎత్తుకుపోయారు. ఈ ఒంటరితనంతో ఎంతలా విసిగిపోతున్నానో ఎలా - ఏ భాషలో చెప్పను? పోనీ వారం వారం వద్దామన్నా అలివిగాని దూరం. ఈ ఒంటరితనం ఇంత భయంకరం బాధాకరం అని తెలిస్తే - పిల్లలే వద్దనుకొనేవాణ్ణి. కానీ నీకేమో పిల్లలు కావాలన్న ఆకాంక్ష - నేనూ పసివాణ్ణేగా. నీతో నేను పసిపిల్లాడిలాగే ఉంటాగా ముఖ్యంగా రెండు విషయాల్లో - అబ్బో - అవేంటో గుర్తొచ్చి అమ్మాయ్‌గారి బుగ్గలెలా కందిపోయాయో.....

అంత అమాయకంగా కన్పించే నువ్వు నా గుండెల్లో ఒదిగి ఇంతై- అంతై - వటుడింతై అన్నట్లు విజృంభించి నా గుండె గది నిండా నిండిపోయావ్.

నీ తలపులతో అలసిన మనసు, రాత్రంతా తల్లికోసం ఎదురు చూసీ, చూసీ నిస్త్రాణగా ముడుచుకొన్న పక్షిపిల్లలా ఉంది.

నీకోసం నీ స్పర్శకోసం - అదిచ్చే వెచ్చదనం కోసం, గున్నమావి కొమ్మల్లో దూరి, వసంతాన్ని ఆహ్వానిస్తున్న కోయిలలా మనింటి పచ్చటి ప్రాంగణంలో - నీ రాకకోసం ఎదురుచూస్తూ ఉంటాను - కరుణించి వేగంగా వచ్చెయ్.

నీ మాధవ్

లెటరంతా చదివేసరికి బుగ్గలమీదికి కన్నీళ్ళు జారాయ్ రాధకి.

ఏదో ముఖ్యమయిన ట్రెయినింగ్ అట - అందుకని ఆఫీస్‌లో సెలవు దొరకదు - వారానికోసారి దొరికే ఆదివారం, ప్రయాణానికి సరిపోదు. ఇంకెంత పదిహేను రోజుల్లో డెలివరీ అవుతుంది. అమ్మెంత చెప్పినా వినకుండా నెలనిండగానే వెళ్ళిపోతే సరి అనుకొంది రాధ. అలా చూసినా 'అబ్బా - నెలన్నర గడవాలి' అనుకొంది మళ్ళీ.

* * *

ఎవరి ఇష్టాయిష్టాలతో - కష్టనష్టాలతో పనిలేదంటూ కాలం చకచకా పరుగులు పెడుతూనే ఉంది.

"పిల్లకు నొప్పులొస్తున్నాయ్ గానీ డెలివరీ జరగడం లేదు - సిజేరియన్ చేసేయాలి అంటున్నారు డాక్టర్లు. ఏం చేద్దాం" దిగులుగా అడిగింది అరుంధతి తల్లి శ్యామలమ్మని

"ఏదయినా మనసులోని కోరిక తీరకుండా ఉంటే అట్లా అవుతుందంటారు. పిల్లని మెల్లిగా అడుగు ఏదైనా తినాలని గానీ తాగాలని గానీ ఉందేమో" అందావిడ.

నర్స్‌కి నచ్చజెప్పి, లేబర్‌రూమ్‌లోకి వెళ్ళి రాధ నుదుటిన అలుముకున్న చెమటల్ని అద్దుతూ "ఏదన్నా కోరిక ఉందేంటమ్మా" అంటూ అడిగింది అరుంధతి.

"అమ్మా ఎందుకో భయంగా ఉంది. ఆయన్ని ఒకసారి చివరిగా చూడాలని ఉందమ్మా" అంటూ ఏడ్చేసింది రాధ.

"ఉండు - నాన్నగారితో చెప్తాను" అంటూ బైటికొచ్చింది అరుంధతి. వరండాలో కంగారుగా పచార్లు చేస్తోన్న రాఘవరావ్‌ని పిలిచి విషయం చెప్పింది.


"టెలిగ్రాం ఇచ్చినా లాభం లేదు. నేనే ఫోన్‌లో అల్లుడి ఆఫీసర్‌తో మాట్లాడుతాను. ఒకవేళ అతడు ఒప్పుకున్నా అల్లుడివాళే బయల్దేరినా రేపటి రాత్రికి గానీ రాలేడు - అంతవరకూ ఎలా మరి" అన్నాడతను.


"దేవుడి మీదే భారం వేస్తే సరి" అంది అరుంధతి. ట్రంకాల్ చేయడానికి కదిలాడు

**(18వ పేజీ చూడండి)**

## రాణి ఆక్రోశం

**బాలీవుడ్**‌లోని వ్యక్తులు చిన్న చిన్న విషయాలను కూడా పెద్దవి చేసి అనవసరంగా ప్రచారం చేస్తుంటారని అంటోంది. ఇలా నటీనటులపై దుష్ప్రచారం చేసి ఆనందించడానికి ఇక్కడి వ్యక్తులు రెడీగా ఉంటారని ఆక్రోశం వెళ్ళగక్కుతోంది. ఇలాంటి పనుల వలన మేము ఎంత బాధపడతామో వారికి ఎలా అర్థం అవుతుంది అని వాపోతోంది. ఇంతకీ రాణికి ఈ ఏడుపెందుకో.





## అంగప్రదర్శన

**అమీషాపటేల్** 'నన్ను ఎవరు ఎంత పడగొట్టాలని చూసినా వారు అందులో సక్సెస్ కాలేరు అంటోంది. ఎవరేంచేసినా 'నేను అంత త్వరగా సినిమా ఫీల్డ్‌ను వదిలేసి పారిపోను' అని చెబుతోంది. ఆ భయంతోనే నిర్భయంగా భారీగా అంగప్రదర్శన చేసి 'హమ్‌రాజ్' కొద్దోగొప్పో హిట్ చేసుకుంది. కరీనా రూట్‌లో అమీషా కూడా అంగప్రదర్శన చెయ్యడానికి రెడీ అయింది. ఎక్స్‌పోజింగ్ ప్లస్ టాలెంట్ అనేది బాలీవుడ్ ఫార్ములా అని అమీషాకు తెలియదా?

# రాధామాధవీయం

(5వ పేజీ తరువాయి)

రాఘవరావ్.

* * *

"రాధకి ఎలా ఉంది?" అంటూ వచ్చాడు మాధవ్.

"వచ్చావా! నాయనా! అదుగో రాత్రి నుండి నీకోసమే ఎదురుచూస్తోంది - పద" అంటూ మాధవ్‌ని తీసుకెళ్ళింది - అరుంధతి.

భర్తని చూస్తూనే రాధ కళ్ళు తళుక్కుమన్నాయి. రాధని చూసిన సంతోషంలో నోరు పెగలనే లేదు. రాధ పరిస్థితి అందుకు భిన్నంగా లేదు.

డాక్టర్సంతా రూమ్‌లోకి ఎంటరయ్యేసరికి, బైటకి రాక తప్పలేదు మాధవ్‌కి.

హాస్పిటల్ కారిడార్‌లో ఉన్న కుర్చీల్లో చేరగిలబడ్డాడు. రాధతో తన తొలి పరిచయం గిర్రున కళ్ళ ముందు తిరిగింది.

రాధవాళ్ళు ఎదురింట్లో చేరిన రోజులు. సన్నజాజి తీగలా నాజూగ్గా ఉండే రాధ మొదటిచూపులోనే మాధవ్ నాకర్షించింది. ఆమె క్రీగంటి చూపుకోసం అతడు చేయని ప్రయత్నాలే లేవు. మొత్తానికి ఎలాగైతేనేం ఆమెకి కామర్స్‌లో ఎకౌంట్స్ చెప్పే మిషతో పరిచయం పెంచుకొని - పరిణయం వరకూ తీసుకొచ్చాడు.

"మాధవ్ - రాధకి బాబు పుట్టాడు" అంటూ రాఘవరావ్ వచ్చి చెప్పేంతవరకూ తన కమనీయలోకంలో ఉండిపోయాడు మాధవ్.

ఒక్కపరుగున వెళ్ళాడు. అలసటతో - చెమటలు నిండిన మోహానికి అంటుకుపోయిన ముంగురులతో ముగ్ధమోహనంగా తోచింది రాధ అతని కళ్ళకి. మాతృత్వం స్త్రీకి ఇంత అందాన్నిస్తుందా అనుకొంటూ ఆశ్చర్యపోయాడు గూడా.

"బాబు ఎలా ఉన్నాడు" మెత్తని స్వరాన అడిగింది రాధ.

"పాప కావాలనుకొంటే ఇదేంటమ్మా! నీపంతం నువ్ నెగ్గించుకొన్నావ్" అన్నాడు.

"పోనీ మరోసారి పాప" అంది చిర్నవ్వుతో రాధ.

అంతవరకూ మృత్యువుతో పోరాడి గూడా, మళ్ళీ తన కోరిక తీర్చేందుకు, ఏమాత్రం వెనుకాడని రాధలో "స్త్రీ జాతి మొత్తం మహోన్నతంగా గోచరించింది మాధవ్‌కి"

"నేను అన్ని జాగ్రత్తలూ తీసుకొంటాను గానీ, రాధని నెలనిండగానే పంపించే ప్రయత్నాలు చేయండి. దయచేసి మూడు నెలల వరకూ ఉంచొద్దు" అంటూ చేతులు జోడించి అడుగుతోన్న మాధవ్ వంక ఆప్యాయంగా చూశారు అతని అత్తామామలు.

* * *

బాబుకి స్నానం చేయించి, పడుకోబెట్టింది రాధ. ఆమెకిప్పుడు లోకమంతా బాబుతోడిదే. ఒక్క క్షణం తీరిక ఉంచటం లేదు.

ఆ సాయంత్రం, అరుంధతి "అమ్మా, బాబుకి కొంచెం వళ్ళు వెచ్చబడినట్లుంది - డాక్టర్ దగ్గరికి నేను తీసుకువెడతాను - చల్లగా ఉంది వాతావరణం - ఈ చల్లగాలిలో నువ్వెందుకు" అంటే 'సరే'నంది రాధ.

తల్లీ కొడుకూ వెళ్ళగానే చాలారోజుల తర్వాత భర్త ఆ మూడ్నెల్లల్లో రాసిన లెటర్సన్నీ ముందేసుకొని తనివితీరా మరోసారి చదువుకోసాగింది. "మనం మర్చిపోలేని మొదటి రోజు ఏది? అది నువ్వు తొలిముద్దు ఇచ్చిన రోజు" అది చదవగానే రాధకి ఆరోజు కళ్ళముందు కదలాడింది.

* * *

"రాధా! మనం పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నాం - పెద్దవాళ్ళెలాగూ ఒప్పుకున్నారు. మరి ఒక్క ముద్దు ఇవ్వడానికేం" నిష్ఠూరంగా అన్నాడు మాధవ్.

రాధకి మనస్సులో ఇష్టంగానే ఉన్నా - హద్దులు దాటలేని భయం. ఇటు చూస్తే నామీద నమ్మకం లేదాంటు అలుగుతున్న మాధవ్. అందుకే అదురుతున్న గుండెల్ని అదిమిపెట్టి "సరే ఒకటే ఒకటి" అంది.

"య్యాహూ!" అంటూ ఆనందంతో అరిచాడు మాధవ్.

సిగ్గుతో మొహాన్ని చేతుల్తో దాచేసుకొని వేళ్ళ సందున మాధవ్‌ని చూసింది. అప్పటికే అతని కళ్ళలో ఎర్రటి కోరిక.


రెప్పలమీద ఎన్నోటన్నుల బరువునుంచినట్లు - అవి వాలిపోతోంటే అతి ప్రయత్నం మీద చూసింది. అతను తన దగ్గరకి రావడం తెలుస్తూనే ఉంది. అయినా దూరంగా జరుగుదామన్నా సహకరించట్లేదు శరీరం చలనరహితమై.

అతని చేయి, నునుపైన తన బుగ్గలని నిమురుతూంటే చెప్పలేని హాయి. సిగ్గుతో ఎర్రబడ్డ బుగ్గలు - దాడికి భయపడి అదురుతోన్న పెదవులు - భయంతో రెపరెపలాడే కళ్ళు - ఇక ఆగలేకపోయాడు మాధవ్.

మెల్లగా అతనామె మొహాన్ని తన చేతుల్లోకి తీసుకొని ముందు నుదుటిమీద చిన్నగా ముద్దాడాడు. దాంతో కొద్దిగా జంకు తగ్గింది. అమ్మయ్య అనుకొనేలోగానే ఆమె పెదవుల్ని అతని పెదవులు అందుకొన్నాయ్.

అతను మరిక ఆగలేనట్లుగా ఆమెని దగ్గరగా పొదవుకొని మంచం మీద వాలిపోయాడు. రాధ తనెక్కడ నిగ్రహం కోల్పోతానో అన్న భయంతో ఒక్కసారిగా వెక్కి వెక్కి ఏడ్చేసరికి, కంట్రోల్ అయిపోయాడు మాధవ్. చిన్నపిల్లలా ఎంతోసేపు ఆమె వెక్కుతూ ఏడుస్తుంటే గిల్టీగా ఫీలయ్యాడు.

"మన మొదటి రాత్రి వరకూ నీమీద చేయి వేయను. ప్రామిస్. ఇక ఏడ్పు ఆపెసెయ్. ఉబ్బినకళ్ళతో ఎలా ఉన్నావో చూడు" అంటూ ఎంతోసేపు ఊరడిస్తేగానే రాధ ఏడ్పు మానలేదు.



అదంతా గుర్తొచ్చి హాయిగా నవ్వుకొంది రాధ. ఒక వారం రోజులయితే మాధవ్ వచ్చి తనని తీసుకువెడతాడు - అప్పుడాయన సమక్షంలో మళ్ళీ ఈ అనుభూతులన్నీ పంచుకోవాలి అనుకొంది.

* * *

"పచ్చి బాలింతవి - నువ్ స్టౌ దగ్గర ఎందుకమ్మా. నేను చేస్తాలే" అంటూ అరుంధతమ్మ రాధని స్టౌ దగ్గరి నుండి లేపింది.


"సరే! నేను ఈ మసాలా పూరీలను ఒత్తిస్తాను - నువ్ కాల్చు అవంటే ఆయనకిష్టం" అంటూ పక్కగా కూర్చొని పూరీలు ఒత్తసాగింది రాధ.

ఇంతలో బాబు ఏడిస్తే అరుంధతమ్మ - అటు వెళ్ళింది. ఇంతలో షెల్ఫ్‌లో తిరుగుతున్న చిట్టెలుక బైటకు తొంగిచూడటంతో - పక్కనే ఉన్న పిల్లి దాన్ని పట్టబోయే ప్రక్రియలో స్టౌ మీద ఉన్న బాణలి తిరగబడటం కింద కూర్చున్న రాధ మీద మసిలే నూనె పడటం - ఆమె కెవ్వున అరవటం - అన్నీ రెప్ప పాటులో జరిగిపోయాయ్.

* * *

"రాధా! రాధా" అంటూ హుషారుగా లోపలికి కాలుపెట్టిన మాధవ్‌కి వాతావరణంలో ఏదో మార్పు పొడగట్టింది.

"ఏమైంది" అని ప్రశ్నించేసరికి రాధ అమ్మమ్మ జరిగిందంతా చెప్పింది. వెంటనే మాధవ్ హాస్పిటల్‌కి పరుగుతీశాడు.



## నిర్మాతగా గోవిందా

బాలీవుడ్ కామెడీ హీరో గోవిందా నిర్మాతగా అవతారం ఎత్తి, స్వంత చిత్రంలో హీరోగా నటించ నున్నాడు. ఈ మధ్య గోవిందా నటించిన చిత్రాలు సూపర్‌ఫ్లాప్ అవడంతో నిర్మాతలు అతనిని పెట్టి సినిమాలు తియ్యడానికి వెనకాడుతున్నారు. దీనితో గోవిందా తనే స్వంతంగా ఒక చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.



ఒక వైపంతా కాలి, అపస్మారకంగా పడి ఉన్న రాధని చూసేసరికి, అతడి కళ్ళలో చివ్వున నీళ్ళొచ్చాయ్.

"ఫార్టీ పర్సెంట్ కాలింది - కోలుకొనే అవకాశాలున్నాయ్" అని డాక్టర్లు కన్‌ఫర్మ్‌డ్‌గా చెప్పినా, మాధవ్ ప్రాణాలు కుదుటపడలేదు - వంతులవారీగా, కంటికి రెప్పలా కాపాడుకోబట్టి, రాధ రెండు నెలల తర్వాత ఇంట్లో అడుగుపెట్టగల్గింది.

చాలారోజుల తర్వాత, కాలిన అనంతరం మొదటిసారి అద్దంలో తన మొహాన్ని చూసుకొంటూనే కెవ్వున కేకపెట్టింది. రాధ. ఆమెనే గమనిస్తున్న మాధవ్ ఒక్కంగలో ఆమెను పట్టుకొని-

"రాధా! కంట్రోల్ చేసుకో. మొహం ఒక పక్కగా కాలింది. మంచి డాక్టర్ దగ్గరికి వెళ్ళి ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొంటే సరి - నువ్వు దీని గురించి అప్‌సెట్ అవద్దు... ప్లీజ్" అన్నాడు.

"ఏవండీ నన్ను చూస్తూ ఎలా భరించగల్గుతున్నారండి" అంది వెక్కుతూ.

"అయితే ఆ ఆక్సిడెంట్ నాకు జరిగి ఉంటే నువ్వు నన్నొదిలి వెళ్ళిపోయేదానివా" అన్నాడు

## వెరైటీ రోల్

'సోచ్' చిత్రంలో రవీనా ఒక డైరెక్టర్, కొరియో గ్రాఫర్‌గా తొలిసారిగా నటించింది. ఈ వెరైటీ రోల్‌లో నటించడం ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది అని అడిగితే ఇంతవరకూ ఏ హీరోయిన్ నటించని పాత్రలో నేను నటిస్తున్నాను. ఇది ఒక వింత అనుభవం. నటనకు అవకాశం ఉన్న ఈ చిత్రంలో నటించడం ఎంతో ఆనందంగా ఉంది' అంటోంది. గ్లామర్ రోల్స్ చేసీ, చేసీ విసుగొచ్చింది. 'సోచ్' చిత్రం నటిగా నాకు ఎంతో సంతృప్తిని' ఇస్తోందని రవీనా చెబుతోంది.

మాధవ్ చురుగ్గా. మళ్ళీ ఊరడిస్తూ

"చూడు రాధా! నేనెప్పుడూ నీ బాహ్యసౌందర్యాన్నే కోరలేదు. మానసిక సౌందర్యమే అసలైనది - కాబట్టి నువ్వేం బాధపడొద్దు" అన్నాడు.

ఆ రాత్రి ఎప్పటిలాగే మంచం మీదకు చేరగానే లైట్ ఆఫ్ చేశాడు మాధవ్.

"నా మొహం చూస్తే - మీలో ఏ మోహమూ పుట్టదు కదూ" అంది రాధ బాధగా.

"ఏయ్! మన మొదటిరాత్రినాడు నువ్వు లైట్లుంచకండీ అంటూ గొడవపెట్టావ్ - అప్పుడు నేనో పాట పాడాను - ఆ పాతపాట నీకు చాలా ఇష్టమయిందనీ చెప్పావ్ - అప్పట్నుండీ అదే పద్ధతి - మరెందుకీరోజు - వింతగా మాట్లాడుతున్నావ్" అన్నాడు మాధవ్. ఆమెని తన దగ్గరికి పొదవుకొంటూ.

"నాకు నువ్వన్నా - నీ ఒంటి నుండి వచ్చే ఈ వింత సుగంధమైనా ఎంతిష్టమో తెలుసా - తెలిసీ ఈ ప్రశ్నలెందుకు? ఇంతకీ చెప్పు నేను పాడిన ఆ పాట ఏంటో - అన్నాడామె ముక్కుపట్టి ఊపుతూ. దాంతో తేరుకున్న రాధ చిర్నవ్వు నవ్వింది - ఆ రేయి గుర్తు రాగానే సిగ్గు ముంచుకొచ్చింది.

"ఏం - ఎందుకని-

ఈ సిగ్గెందుకని

"ఆలూమగలూ మధ్యనున్నదీ ఎవరికీ తెలియదని దీపముంటే సిగ్గంటివి - చీకటైనా సిగ్గెందుకు" ఇక మాధవ్‌ని పాడనీయకుండా అతని పెదవుల్ని మూసేసింది ఆమె తనదైన పద్ధతిలో.